క్లుప్తంగా

సుందరసాయి ఆలయ వార్షికోత్సవం ప్రారంభం


పూజలు చేస్తున్న నరేంద్రనాథ్ చౌదరి

కొవ్వూరు: గోష్పాద క్షేత్రంలోని సుందర షిర్డి సాయి ఆలయం 29వ వార్షికోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. పారిశ్రామికవేత్త ఆంధ్రా సుగర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల నరేంద్రనాథ్ చౌదరి చేతుల మీదుగా కలశ స్థాపన చేసి పూజలు చేశారు. ఆలయంలో హోమాలు, పారాయణం, హనుమాన్ చాలీసాలో భక్తులు పాల్గొన్నారు. బుధవారం సాయినాథుడి ఏకాదశ రుద్రాభిషేకాలు, సాయంత్రం సంపూర్ణ భగవత్ గీతా పారాయణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారంతో వార్షికోత్సవాలు ముగుస్తాయన్నారు.

పశువులకు టీకాలు


రైతులకు మందులు అందజేస్తున్న వసుసంవర్థక శాఖ సిబ్బంది

నిడదవోలు: తాళ్లపాలెం గ్రామంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉప్పులూరి సరేష్ ఆర్థిక సాయంతో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో పశువులు పరీక్షలు చేశారు. కొవ్వూరు పశుసంవర్ధ శాఖ ఈడీ జి.రామకృష్ణ, నిడదవోలు ఏడీ వీ బుుషిప్రసాద్, డాక్టర్ ఎన్.మోహన్‌రావు పశువులకు పరీక్షలు చేశారు. పశువుల గాలి కుంటవ్యాధి నివారణ టీకాలు, నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కీర్తి ఆంజనేయులు, సర్పంచ్ యర్రా రామకృష్ణ, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు, యామన గోపాల కృష్ణ, కాళ్ల రాంబాబు, గోన్నాబత్తుల రామారావు, గోపిరెడ్డి శ్రీనివాస్, గుంటుపల్లి శివకుమర్, పొన్నా సుబ్రహ్మణ్యం, గంధం నారయ్య, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ జిల్లా కమిటీ ఏర్పాటు కాలేదు

దేవరపల్లి: నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఏర్పాటు కాలేదని గోపాలపురం నియోజకవర్గం కమిటీ అధ్యక్షుడు జాజిమొగ్గల శ్రీనివాస్ మంగళవారం విలేకరులకు తెలిపారు. కొంత మంది వ్యక్తులు జిల్లాలో పర్యటిస్తూ జిల్లా కమిటీని ఏర్పాటు చేసినట్టు ప్రచారం చేస్తున్నారని ఇది వాస్తవం కాదని ఆయన ఖండించారు. నియోజకవర్గ కమిటీ అధ్యక్షులకు తెలియకుండా జిల్లా కమిటీని ఏలా ఏర్పాటు చేస్తారని ఆయన ప్రశ్నించారు. అన్ని నియోజకవర్గాల కమిటీ అధ్యక్షుడు సమావేశమై జిల్లా కమిటీని ఎన్నుకుంటారని ఆయన చెప్పారు.

వీఆర్వో శ్రీనివాస్‌కు సన్మానం


శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న డీటీ శ్రీనివాస్, వీఆర్వోలు

నిడదవోలు రూరల్: కోరుపల్లి వీఆర్వోగా పని చేస్తూ పాలకొల్లు ఎన్నికల సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన సీహెచ్ శ్రీనివాస్‌ను రెవెన్యూ ఉద్యోగులు మంగళవారం ఘనంగా సన్మానించారు. వీఆర్వోగా శ్రీనివాస్ బాధ్యతగా అంకిత భావంతో విధులు నిర్వర్తించారని డీటీ శ్రీనివాస్, ఆర్ఐ సత్యేంద్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘం కొవ్వూరు డివిజన్ అధ్యక్షుడు ఇ.ప్రభాకరరావు, మండల అధ్యక్షుడు బస్వా వెంకట సర్వేశ్వరరావు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడ సభకు తరలిన బీజేపీ నాయకులు

కొవ్వూరు: రాష్ట్రంలో రైతు ప్రయోజనాలను కాపాడాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో విజయ వాడలో చేపట్టిన రైతు గర్జన సభకి ఆ పార్టీ నాయకులు మంగళవారం తరలివెళ్లారు. రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు, కిసాన్ ఫసల్ బీమా, పండించిన పంటలకు డైరెక్ట్ మార్కెట్ ఏర్పాటు వంటివి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఏపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పిక్కి నాగేంద్ర పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలకు రాజకీయాలు ముడి పెట్టకుండా రైతులకు పూర్తి సహకారాలు అందించాలన్నారు. ఈ సభ ముఖ్య ఉద్దేశం అన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ జెండాకు రైతు అండగా ఉండాలని కోరారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత
- గ్రామాల్లో పరిచయ కార్యక్రమం


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తానేటి వనిత

దేవరపల్లి: గోపాలపురం నియోజకవర్గం అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా పని చేస్తానని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. దేవరపల్లి మండలంలోని పల్లంట్ల, కురుకూరు, కృష్ణంపాలెం, ధుమంతునిగూడెం, బందపురం గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో మంగళవారం ఎన్నికల సమాయత్తం సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ కూచిపూడి సతీష్ అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో మంత్రి వనిత ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మీ మీద నమ్మకంతో ముఖ్యమంత్రి జగనన్న తనను కొవ్వూరు నుంచి గోపాలపురం పంపించారని ఆమె అన్నారు. ఎవరికి ఇవ్వవలసిన గౌరవం వారికి ఇచ్చి అందరితో కలిసి పని చేస్తానని ఆమె అన్నారు. కార్యకర్తలు, నాయకులు ధైర్యంగా ఉండాలని ఆమె తెలిపారు. గత ప్రభుత్వాల్లో ఎన్నడూ చూడని అభివృద్ధి, సంక్షేమం వైఎస్ జగనన్న పాలనలో చూస్తున్నామని ఆమె తెలిపారు. కృష్ణంపాలెంలోని ఇళ్లస్థలాలు, గ్రామ సచివాలయ భవన నిర్మాణం సమస్యను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళతానని ఆమె గ్రామస్తులకు తెలిపారు. మార్చి మొదటి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తోందని ఆమె చెప్పారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసి ఎన్నికలు సిద్ధమవుతున్నారని, కొత్తగా వైఎస్ షర్మిలను తీసుకువచ్చి వైఎస్సార్ కుటుంబంలో చిచ్చుపెట్టారని ఆమె అన్నారు. చివరి అస్త్రంగా అన్నపైకి చెల్లిని ఉపయోగించారన్నారు. జగనన్నకు అండగా ఉండి మిత్రపక్షాల కుట్రల నుంచి కాపాడుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. వలంటీర్, గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దళారీ వ్యవస్థకు స్వస్తి చెప్పారని ఆమె తెలిపారు. సచివాలయానికి వచ్చే ప్రజలు, రైతులపై సిబ్బంది గౌరవంగా మాట్లాడి ఆ మాటలతో ప్రజలను ఆకట్టుకోవాలన్నారు. ఐదేళ్ల జగనన్న పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వలంటీర్లు ప్రజలకు గుర్తు చేయాలని ఆమె చెప్పారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాలని అన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ గూడూరి శ్రీనివాసరావు, గోపాలపురం ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. తొలుత గౌరీపట్నంలోని కనకదుర్గా అమ్మవారి ఆలయంలో పూజలు చేసి, నిర్మలగిరి పుణ్యక్షేత్రంలో ప్రార్థనలు చేశారు. ఈ సమావేశాల్లో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, ఎంపీపీ కేవీకే దుర్గారావు, రాష్ట్ర పామాయిల్ బోర్డు డైరెక్టర్ నరహరిశెట్టి రాజేంద్రబాబు, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఆచంట అనసూయ, నియోజకవర్గ అధికార ప్రతినిధి గడా జగదీష్, ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ సతీమణి రాధిక, ఎంపీటీసీ సభ్యుడు సత్తి జగదీశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, మండల మహిళా కన్వీనర్ కె.హైమావతి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ గడా రాంబాబు, సత్తి సాయిఈశ్వరరెడ్డి, సర్పంచులు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో నితీష్ శ్రీసత్య ప్రతిభ


నితీష్ శ్రీసత్య

నల్లజర్ల: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో నల్లజర్లకు చెందిన పెండెం నితీష్ శ్రీసత్యకు 99.88 శాతం మార్కులు సాధించాడు. ఆ విద్యార్థి తండ్రి దూబచర్ల డైట్ కళాశాల అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. తల్లి ఝాన్సీలక్ష్మీ గృహిణిగా ఉన్నారు. నిడదవోలు శశి కళాశాలలో సీబీఎస్ఈ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుచున్నాడు. ఐఐటీలో సీఎస్ఈలో చేరి ఐఏఎస్ చేయాలన్నదే తన లక్ష్యంగా అన్నారు.

142 మందికి వైద్య పరీక్షలు

ఉండ్రాజవరం: తణుకు సీతార హాస్పటల్ డాక్టర్ సుంకవల్లి నీలు మహేంద్ర (ఎండీ) ఆధ్వర్యంలో మంగళవారం ఉండ్రాజవరంలో ఉచిత వైద్య శిబరం నిర్వహించారు. శిబరంలో బీపీ, షుగర్, గుండె, ఊపిరితిత్తులు, జ్వరానికి సంబంధించి సుమారు 142 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. గుండెకు సంబంధించి ఈసీజీ పరీక్షలు చేసి, పలు చూసలు చేశారు. ఈ కార్యక్రమంలో సీతార హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు ముంగిటకే సర్కారు సేవలు


మోర్తలో ఆర్‌బీకేను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- మోర్తలో ఆర్బీకే ప్రారంభం, సీసీ రోడ్డుకు శంకుస్థాపన

ఉండ్రాజవరం : రైతులకు వారు ఉన్న ఊర్లోనే ప్రభుత్వ సేవలందించేందుకు వీలుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మోర్త గ్రామంలో రూ.21.80 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం-2ను ప్రారంభించగా, రూ.6.50 లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే సీఎం ఆశయమన్నారు. రైతులకు మేలు జరిగేలా రైతు భరోసా, సున్న వడ్డీ, ఉచిత పంటల బీమా తదితర పథకాలను అమలు చేస్తున్నారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులను అసలు పట్టించుకోలేదని విమర్శించారు. మోర్త గ్రామాన్ని సుమారు రూ.11 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. అనంతరం మోర్త ఉన్నత పాఠశాల వద్ద మోర్త, సూర్యారావుపాలెం, తాడిపర్రు గ్రామాల పాఠశాలల్లో 154 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ట్యాబ్‌లు అందజేశారు. ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, సర్పంచ్ చిటికెన సుజిని, సొసైటీ అధ్యక్షుడు ఆలపాటి నరేంద్ర ఎంపీటీసీ సభ్యురాలు-1జానీ నాగలక్ష్మి, 2-వెలగట్ల రాణి, వైస్ ప్రసిడెంట్ దాపర్తి రాంసందీప్, మండల జేసీఎస్ కన్వీనర్లు కఠారి సిద్దార్థరాజు, వైసీపీ గ్రామ అధ్యక్షుడు చిటికెన సూరిబాబు, ఎంఈవో సక్సేనారాజు, హెచ్ఎం కె.శ్రీనివాసు, గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తా

- ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు
- చాగల్లులో అధికారులు, ప్రజాప్రతినిధుల పరిచయ సమావేశం
- హాజరైన వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్


చాగల్లు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి శ్రీనివాస్

చాగల్లు: భవిష్యత్‌లో కొవ్వూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు అన్నారు. చాగల్లులో మంగళవారం టీటీడీ కల్యాణ మండపంలో చాగల్లు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు, వైఎస్సార్ సీపీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ అధికారులు, గ్రామాల్లో ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గ్రామాల్లో అభివృద్ధి అన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. తమ ప్రభుత్వం హయంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. వైస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించాలని ఆయన కోరారు. వైఎస్సార్ సీపీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ సామాజిక సాధికారితలో భాగంగా వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడానికి వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులకు అధిక ప్రాధిన్యత ఇవ్వడం ఎంతో సంతోషమని అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమం, ఆరోగ్యం, విద్య అంశాలకు పెద్ద పీట వేశారని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాననని ఆయన అన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, నాయకుల సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మట్టా వీరాస్వామి, జెడ్పీటీసీ గారపాటి విజయదుర్గ శ్రీనివాస్, రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గండ్రోతు సురేంద్రకుమార్, పార్టీ మండల గౌరవధ్యక్షుడు, అధ్యక్షుడు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, లకంసాని సూర్యప్రకాశరావు, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, సొసైటీ అధ్యక్షుడు సుంకర రాయుడు, గూడపాటి శివ, గంగిశెట్టి వాసు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలు సమర్థవంతంగా పని చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న శివజ్యోతి

గోపాలపురం: బూత్ లెవెల్ అధికాకారులు సమర్థవంతంగా పని చేయాలని గోపాలపురం నియోజకవర్గ ఎన్నిలక రిటర్నింగ్ అధికారి కేఎల్ శివజ్యోతి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం బూత్‌లెవెల్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆర్వో శివజ్యోతి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీఎల్‌ఓలు తమ బూత్‌లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను పాటించాలని, నాయకులు, అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి, గోపాలపురం, నల్లజర్ల, ద్వారకాతిరుమల మండలాల తహసీల్దార్‌లు, బూత్‌లెవెల్ అధికారులు వివిధ రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

పెరవలి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ హిమ మహేశ్వరి తెలిపారు. సమావేశానికి అన్ని గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు హాజరవుతారని ఆమె తెలిపారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

- శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే తలారి వెంకట్రావు


చాగల్లులో బీటీ రోడ్డు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తలారి

చాగల్లు: చాగల్లులో మంగళవారం చాగల్లు మెయిన్ రోడ్డు నుంచి ఇందిరమ్మ కాలనీకి వెళ్లే రూ.125 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం దారవరం గ్రామంలో నూతనంగా 21.8 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మట్టా వీరాస్వామి, జెడ్పీటీసీ గారపాటి విజయదుర్గ శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యాక్షులు గండ్రోతు సురేంద్రకుమార్, రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ఆత్కూరి దొరయ్య, పార్టీ మండల గౌరవధ్యక్షులు, అధ్యక్షులు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వరరావు, లకంసాని సూర్యప్రకాశరావు,చాగల్లు, దారవరం సర్పంచ్‌లు ఉన్నమట్ల మనశ్శాంతి, మద్దుకూరి రవి ప్రసాద్, ఎంపీటీసీ ఊబా దుర్గ, ఏఎంసీ డైరెక్టర్ అయినం నాగరాజు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ బుకింగ్‌కు రేపటి వరకే గడువు

నల్లజర్ల: పంటల ఈ-క్రాప్ నమోదుకు గురువారం వరకే గడువు ఉందని, రైతులు వెంటనే తమ పంటలను నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.కమల్‌రాజ్ తెలిపారు. పంటల నమోదు చేస్తేనే ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు పంట నష్ట పరిహారం ప్రభుత్వ పథకాలు లభిస్తాయన్నారు. రైతులు గ్రామ ఆర్బీకే సిబ్బందిని కలిసి ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. ఈకేవైసీ చేయించుకుంటే పీఎం కిసాన్ యోజనా పథకం వర్తిస్తుందన్నారు.

బీజేపీ పల్లెకు పోదాం

నిడదవోలు: గోపవరం గ్రామంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మాట్ల వెంకటదుర్గారావు ఆధ్వర్యంలో మంగళవారం పల్లెకుపోదాం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రజల దగ్గరకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ దేవన వెంకట పాపారావు, తమ్మిరెడ్డి నాగేశ్వరావు, చింతల బాలాజీ, పినిశెట్టి చంద్రబాబు, కంటిపూడి శ్రీరామమూర్తి, తల్లాప్రగడ బంగారుబాబు తదితరులు పాల్గొన్నారు.

వేగేశ్వరపురంలో అన్నసమారాధన

తాళ్లపూడి: వేగేశ్వరపురంలోని వడ్డీల రామాలయం వద్ద ఆలయ మూడో వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి లక్ష తులసీ దళాలతో అర్చన చేవారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ అన్నసమారాధనలో సుమారు 3 వేల మంది పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

ఆగి ఉన్న టిప్పర్‌ను ఢీకొన్న ట్రావెల్ బస్సు


పూర్తిగా పాడైన ట్రావెల్స్ బస్సు

నల్లజర్ల: అచ్చన్నపాలెం బస్టాప్ వద్ద తెల్లవారు జామున 3.30 గంటలకు టిప్పర్‌ను ఆపీ డ్రైవర్ అద్దం తుడుస్తుండగా పార్వతీపురం నుంచి విజయవాడ వెళుతున్న సాయిఆర్కే ట్రావెల్ బస్సు టిప్పర్‌ను వెనుక వైపు ఢీకొంది. దీంతో బస్సు ముందు భాగం నుజ్జు నుజ్జయింది. బస్సులో 20 మంది ప్రయాణికులున్నారు. బస్సు డ్రైవరు సూర్యకుమార్ చేయి క్యాబిన్‌లో ఇరుక్కుపోయింది. మరో ప్రయాణికుడు అనుపోజు వెంకటరత్నంకు గాయాలయ్యాయి. హైవే అంబులెన్స్ సిబ్బంది వచ్చి వీరిద్దరిని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవరు నిద్రమత్తు కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్టు గుర్తించారు. ఎస్ఐ వెంకటసురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేదల ప్రభుత్వానికి అండగా ఉందాం

- ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు
- వెంకట్రాయపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం


వెంకట్రాయపురంలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి: ప్రజా సంక్షేమం కోరే ప్రభుత్వానికి అండగా ఉండి ముఖ్యమంత్రిగా మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అందలం ఎక్కించాలని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు పేర్కొన్నారు. వెంకట్రాయపురంలో సర్పంచ్ పోలిశెట్టి బాలాజీ ఆధ్వర్యంలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షం మోసాన్ని గుర్తించాలని, పేదల పక్షంలో ఉన్న ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. తాను నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికే వచ్చనని, ఈ నాలుగున్నర ఏళ్లలో రూ.2 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేసానన్నారు. మరోసారి నాకు అండగా ఉంటే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వీరమళ్ళ సత్యనారాయణ, అజ్జరం సర్పంచ్ గారపాటి నాగ సుధ, ఎంపీటీసీ సభ్యుడు అల్లు ఊర్వశి, నాయకులు జక్కశెట్టి రాంబాబు, పంపన నర్సింహమూర్తి, యడ్ల సూరిబాబు, యడ్ల గణేష్, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య శిబిరంతో మెరుగైన వైద్యం


పోచవరం శిబిరంలో మెడికల్ కిట్లను అందజేస్తున్న కాకర్ల వెంకటేశ్వరరావు


జగన్నాథపురం శిబిరంలో మందులు అందజేస్తున్న నారాయణమ్మ


కాటకోటేశ్వరంలో మందుల కిట్లు అందజేస్తున్న పల్లారావు

తాళ్లపూడి: గ్రామాల్లోని ప్రజలందరికీ ఆరోగ్యం మెరుగ్గా ఉండాలనే ఉద్దేశంతో పేదలందరికీ కార్పొరేట్ వైద్యం అందించాలని జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రెండో విడత కూడా ప్రభుత్వం అమలు చేస్తోందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు తెలిపారు. పోచవరం సచివాలయం వద్ద మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు హారిక గుప్తా, భవాని, సాయిశ్రీనివాస్, కె.వి బాలసుబ్రహ్మణ్యం తదితరులు సుమారు 300 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు మద్దుకురి దొరబాబు, పంచాయతీ కార్యదర్శి ఈఎస్ రామ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జగన్నాథపురంలో ఆరోగ్య సురక్ష

గోపాలపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు ఏర్పాటు చేసినట్లు గోపాలపురం వైస్ ఎంపీపీ వంగా నారాయణమ్మ అన్నారు. జగన్నాథపురంలో మంగళవారం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. వైదయులు 500 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు.

నేడు జగనన్న సురక్ష వైద్య శిబిరం

నిడదవోలు : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షవైద్య శిబిరాన్ని బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి.శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జగనన్న వైద్య శిబిరాన్ని చర్చిపేట సచివాలయం పరిధిలో ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

410 మందికి వైద్య పరీక్షలు

నిడదవోలు రూరల్: కాటకోటేశ్వరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సరక్ష-2 కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, ఎంపీటీసీ సభ్యుడు పెనుగుర్తి రాములు ప్రారంభించారు. తాడిమళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారి టి.ఆండ్రూ ఆల్బర్ట్ లూయిస్ పర్యవేక్షణలో ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు 410 మంది రోగులను పరీక్షించారు. రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష మందుల కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గుంటుపల్లి రామచంద్రం, తిరుమలశెట్టి అయ్యప్ప, బొనిగే వెంకట్రావు, కారింకి సత్యనారాయణ, చిలుకూరి వెంకన్న, బండారు సత్యనారాయణ, గుంటుపల్లి శివ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.